చిన్నకథ

ఎండలో మెరుస్తూ గాలిలో ఊగుతూ ప్రకృతిమాతను కళ్ళకు గట్టే అనతిదూరంలోని ఆ గుబురుగా పెరిగిన చెట్ల కలయికా; అక్కడక్కడే విచ్చలవిడిగా ఇచ్చువచ్చినట్టు తిరుగాడుతూ విలాసంగా తోకలు విదురుకుంటూ, ముక్తసరిగా, మౌనంగావచ్చిన పసరికుమేసేఆవులవుల వ్యాళీ; ఉన్నది తిని లేదానికి విచారించక ఉత్సాహంగా, ఉల్లాసంగా చెట్లకొమ్మల్లోంచి కూస్తున్న పక్షుల కేరింతల కోలాహలం; సృష్టి సౌందర్యానికి ప్రతిబింబమైన ముగ్ధ సుకుమార సుందరాంగి కాటుక తీరుకట్టుపైన తీర్చిదిద్దిన పాపిటి చక్కదనాన్ని అనుకరిస్తూ, శిక్షణగరిపినట్టుగా దక్షిణం వైపున సరళంగా ప్రవహించే ఆ సన్నని సెలయేటి గలగలలూ; ఇవే మళ్ళీ ప్రత్యక్షమయ్యే ఆ కుటీర గవాక్షంలోంచి తొంగిచూసిన ఆ కవికి; ఆ కళాకారుడికి.

అతడు అలా చాలాకాలంనుంచి గవాక్షంలోంచి తదుబయటికి తొంగి చూస్తూనే వున్నాడు. అవి అలా కనిపిస్తూనే వున్నాయి. ఆ చెట్లు, పక్షులు, కుందులు, ప్రవహించే ఆ సెలయేరు అతని జీవిని గమనిస్తూనే ఉన్నాయి. నిజానికి వాటి సాహచర్యం వల్లనే అతడు కళాకారుడుగా, కవిగా గారాడని అందరూ అనుకోవచ్చు. కవి సహజుడైనాడు గాని క్రమంగా తయారుకాడు. నిజం గాబట్టి అలా జరగలేదు. అయితే, అతడికీ అవినాభావ సంబంధం మాత్రం నిక్షేపముగా గోచరిస్తుంది. యదార్థంగా అవి సంతోషించి తరిలేనన్నా, కవిత్వాన్ని సృష్టించలేక పోయిన వాటిని విస్తృతం చేసుకునేందుకు తన తపతకికి తోడ్పడ్డాయి. అందుకు వాటికి అతడు ఋణపడిఉండవచ్చు. అయితే, తన కుంచె ద్వారా, తన ద్వారా పది మందిలో అతడు వాటికి తప్పి పెట్టిన గౌరవాన్ని ఋజువుచేస్తూ మార్యంగా ఉదయాస్తమానములో అవి పెరజల్లే వింత వింతకాంతులు వివిధ రంగుల్లో కనిపించడంతోనూ అతని వర్ణచిత్రాల్లో నిల్చాయి. కవిత్వంలో రసాలు కురిపించాయి. పదాల పొందుపరుపుల్లో అందాలు వెదజల్లాయి. ఇందుకు అవి ఆనందిస్తున్న యదార్థాంధ్యస్థ్యా అతడి ఋణం అంత పాటించదగ్గదికాదు.

సంవత్సరాలు శార్లిపోయినకొద్దీ ఆ కళాకారుడికీ, ఆ ప్రకృతి కేంద్రానికీ బాంధవ్యం పెరిగింది. అతడిలో యౌవనం పాడుమాసేనరికి ఆశేంద్రం వెదజల్లే శోభ అతనిలో ఏనో తీయనివాంచలు లేవనెత్తింది. ఒక అలజడి సృష్టించింది. ఈ పరిణామమే అతనిలో ఒక బాధగా మారింది.

అది తనకు 'బాధ' కావచ్చు గాని ప్రస్తుతం మాత్రం అతడు దాన్ని 'బాధ'గా పరిగణించడం లేదు.

'ప్రేమ 'బాధ' గాక ఇంకేమిటి?' అంటాడు శ్యాం. "ప్రేమకూ,బాధకూ" ఇదమిత్థమని చెప్పలేని సంబంధం ఉండవచ్చుగాని ప్రేమ 'బాధ' ఎప్పుడూ కాదు అంటాడు. రవివర్మ. ప్రపంచం సంఘంలోని కుళ్ళూ వర్మకి తెలియనివి కావు. నాటి లోపాలు అతనికి పునాదులవరకూ కూర్చుంటే నా కబే నదివేలు."

"నిజమే శ్యాం—ప్రాయాలని ఏదో మన [illegible] అని అతని ఊహ. [illegible]లో ఉరకలు వేస్తూందిగాని..."

ప్రేమించుకున్న ఇద్దరు వ్యక్తులమధ్య ప్రతిబంధకాలు ఈ ప్రపంచంలో అనేకం వున్నాయి. చరిత్ర కందనికాలంనుంచీ స్త్రీపురుషుల మధ్య ఇలాంటి అవరోధాలు తావు చేసుకునే వస్తున్నాయి. మగవాడూ, ఆడది అంటేనే ప్రపంచం ఎందు కలా వడి చ్చుందో ఇన్ని గ్రంథాలు చదివి పోగేసిన ఆ కవికీ తెలియకపోలేదు. ఇందుకు ప్రజల్లోని అవివేతే కారణం అని అతనివాదన. 'ప్రేమ' అర్థం తెలియక ప్రేమ ప్రేమ అంటూ ప్రేమిస్తున్నవాళ్ళూ ప్రేమను శంకించి, అపహాస్యం పాలుచేస్తున్నవాళ్ళూ ప్రజలే. 'ప్రేమ' అనేదానికి అనేక కోణాల్లోంచి అనేక విధాలుగా ప్రపంచంలోని అనేక మంది మహాపురుషులు భాష్యాలుప్రాశారు. ఎవరికి సాధ్యమైనంతగా వారు ఆ 'ప్రేమ' ను పట్టుకు చీల్చి చెండాడి దాని నిజస్వరూపం బట్టబయలు చేద్దామని పురోగమించారు. కొంత వరకు కృతకృత్యులయ్యారని చెప్పక తప్పదు గాని వర్మకి మాత్రం ఒక సందేహం ఉంది. ప్రేమను అలా ఎవరైనా 'ఎనలైజ్' చేసిన పెద్దలో

రచన

శ్రీ దంతుర్తి చినరామచంద్రరావు

ఎంతమంది ఆ ప్రేమను రుచి చూశారు? ఎంత మంది దాన్ని పూజించి, గౌరవించారు? అనేదే అతని సందేహం. ఊహించి వ్యాఖ్యానించడానికి 'ప్రేమ' అనేది తలుచుకున్న విధంగా కాగితాల మీద అక్షరాల రూపంలో దొర్లిపోయే సరుకు కాదు. చవిచూసి, అనుభవించి వ్యక్తపరచడానికి కూడా అంత సులభంగా దొరికే వస్తువుకాదు. నిజంగా అది కొంతమందికి దొరికినా దాన్ని ఇదమిత్థమని చెప్పే స్థితికి వారు వచ్చేసరికి వారు ఈ లోకాన్ని విడిచి వెళ్ళిపోయేవున్నారు. అందుకు చేతనే 'ప్రేమ'కు సరియైన నిర్వచనం దొరకడంలేదు వర్మ. తను నిర్వచించడానికి అవకాశం ఇమ్మని భగవంతుణ్ణి కోరుకుంటూంటాడు.

* * *

దీపం మిణుకు మిణుకుమంటూ వెలుగు పీకట్లమధ్య రెపరెప లాడుతూంది. ఆకాశపు పొడుచుకున్న చుక్కలు మసగవెల్తురునిస్తున్నాయి. తదియ చంద్రుడు అనుకున్నంతగా ప్రకాశించలేకపోతున్నాడు. కిటికీలోంచి మన్నితంగా దూసుకువస్తూన్నగాలికి రవివర్మ కాగితాలు బస్సీలు తిస్తున్నాయి. రెపరెప లాడుతూన్న దీపకాంతిలో ఎదురుగా గోడ కున్న షెల్ఫులోని మహాపురుషుల బైండువున్నకాల నీలినీడలు దోబూచులాడుతున్నాయి. రవివర్మ మౌనంగాకూర్చున్నాడు. కాని బుర్రలో వేలకువేలు ఆలోచనలు పరుగెడుతున్నాయి. ఏదో ప్రాద్దామని కుతూహలపడుతూన్న రవివర్మకి కలం సాగడంలేదు.

ఇంతలో శ్యాం ప్రవేశిస్తూ "ఏదో మళ్ళీ ప్రాద్దామనుకుంటున్నావ్ కాబోలు — కానీ' అన్నాడు.

చిరు నవ్వు నవ్వాడు వర్మ.

"కాని — వర్మా — నేనేం అడ్డుకానులే— నువ్వు మౌనంగా కూర్చున్నా నీ సరసనే నేను కూర్చుంటే నా కబే నదివేలు."

"నిజమే శ్యాం—ప్రాయాలని ఏదో మన [illegible] అని అతని ఊహ. [illegible]లో ఉరకలు వేస్తూందిగాని..."



ఇటీవల కాశ్మీర్ కు వెళ్ళిగా జిలంనదిలో ప్రెసిడెంట్ ప్రసాద్ ఊరేగింపు ఫొటో

అర్థాంగి ★ ★

"అర్థమయింది—కవిగారు అంత మాటంటే ఎలా?" 'కవికిగూడా కొన్ని ప్రతిబంధకాలున్నాయ్ శ్యాం—సారస్వత మాతకు కవి కన్న కొడుకు కాదేమో ననిపిస్తూంటుంది. నాకు! అందుకు ప్రసుత వాతావరణం కొంతవరకు కారణం"

"అంటే?"

"అంటే ఏం చెప్పమంటావ్? కవికి గల బాధలు లక్షలు. మనస్సుకి శాంతి ఉంటేనే గాని మెదడు కదలదు. కదిలినా మేత పొరికితేనేగాని పని చేయదు. అది పనిచేస్తే నేగాని కవితకలం నడవదు. కలం నడిస్తేనేగాని కవిత పుట్టదు."

"నిజమేలే — ఇంతకీ మనశ్శాంతి లేదంటావ్ అంతేనా? ప్రేమలో చిక్కుకున్న మనిషికి మనశ్శాంతి ఎలా ఉంటుంది రవీ? ఎలాగైనా ఏదైనా కావచ్చుగాని మనశ్క్లేశానికి గురియైన వ్యక్తి మహా పెద్ద బాధ పడిపోతాడు. దుఃఖాలకు అతీతమైన నిశ్చలతత్త్వం అలవరకుంటేనేగాని మనశ్శాంతి అబ్బదు. అంతేనా?"

"అంతే..."

"అది సరేగాని రవీ— పార్వతి హృదయం నిష్కల్మషం కావచ్చుగాని లోకానికి ఎదురిడే శక్తి ఆమె కుందంటావా?"

"ఆమె ప్రేమ నిష్కల్మషమైనప్పుడు లోకాని కెదురిడే శక్తి కూడా ఆమెకు సంక్రమించక తప్పదు. [illegible]

"నీ నమ్మకాలు ఎంత పటుత్వమైనవో నాకు తెలుసు వర్మా—కాని—ఏదో ఆధ్యాత్మికంగానూ, ఆదర్శాల దృష్ట్యానూ హృదయం, మనస్సు అంటూనూ నిజ పరిస్థితులను అలక్ష్యంచేస్తే ఈ ప్రపంచంలో నెగ్గడం కష్టం అంటాను. నీకు ఎంతటి ఉదాత్తమైన భావాలున్నప్పటికీ,నువ్వెంతటి ఆదర్శ ప్రేమ జీవివైనప్పటికీ ఈ ప్రజల మధ్య నీకు అవజయం కలగడంలో ఆశ్చర్యంలేదు. ఇది ప్రపంచం. "ప్రజలు" అనబడే నరరూప రాక్షసులు, మనిషియొక్క హృదయాన్ని ఈవణ్మాత్రమైనా లెక్కపెట్టని మందూకాలు, 'సంఘం' అనే కళ్ళులేని కబోది, చెవులు లేని చెవిటి, హృదయం లేని యంత్రం, చేతగాని శిఖండి ఈ ప్రపంచానికి పారథులు. నువ్వు చెయ్యని సంకెళ్ళు ఈ ప్రపంచానికీ, మనకీ అంకితేశాయి. ఇందులోంచి బయట పడ్డానికి ఒక వ్యక్తికి సాధ్యం కాదేమో!"

"నిజమే — ఒక వ్యక్తికి సాధ్యం కాకపోవచ్చు. కాని ఇద్దరికిది సాధ్యమవక మానదు. ప్రేమ ఆదర్శప్రాయమైన దైనప్పుడే ప్రతిబంధకాలు ద్విగుణీకృత మౌతూంటాయి.అందుకు మేము నర్వదా సంసిద్ధులమయే ఉన్నాం. మా ప్రేమ నిజమైనదైనప్పుడు మేం భయపడవలసిన అవసరంలేదు. మమ్మల్ని విడదీయడానికి ప్రయత్నిస్తే, లోకమే పరాజయం పొందడం తథ్యం."

రవివర్మ మనోదైర్యానికి శ్యాం ఎప్పుడూ జోహారు చేస్తాడు. కాని ప్రత్యక్షంగా చూస్తున్న ఈ నాటి లోకంలోని ఒడుదుడుకుల్నీ, సంఘంలోని ఎగుడు దిగుడుల్నీ పార్వతి ఎలా దాటుకు వస్తుందో మాత్రం అతనికి అర్థం కాదు. వర్మ కూడా ప్రపంచాన్ని ఎలా ఒప్పించగలడా అని అతని సందేహం. ఆడ, మగ పేరు చెబితే చాలు ప్రపంచం పడి చస్తుంది. అందులో 'ప్రేమ' ప్రసక్తి వస్తే విస్తరాంలో దాన్ని ఆవపోస్యం పాలు చేసి, ప్రేమ జీవుల్ని నడి రోడ్డు మీదకీడ్చి గడ్డి తినిపిస్తుంది. 'ప్రేమ' అనే మాట వెవిని బడేసరికే విరగబడి నవ్వుతుంది. 'ప్రేమ' అంటే దానికి తెలియదు. తెలుసుకొనేందుకు అది ప్రయత్నించదు. అనేక కారణాలవల్ల ప్రేమ యొక్క పవిత్రత ఈ నాడు మైల పడింది. ప్రేమకు గల గౌరవం రూపుమాసి పోయింది. ఇప్పుడు 'ప్రేమ' అంటే 'మోసం' అని ప్రపంచం ఉంటా. ప్రేమ అంటే 'భ్రమ' అని దాని తాత్పర్యం. 'ప్రేమ' అంటే 'తృష్ణ' అని దాని వ్యాఖ్యానం. ఇంతగా లోకం మొరడుసారి పోవడానికి కారణాలు చాలా ఉన్నాయి. నిజమైన ప్రేమను పాటగల వ్యక్తులు కోటికి ఒకరు కూడా ఈ భూమి మీద పుట్టలేదు. పోగా, 'ప్రేమ' అంటే కారిరక సుఖమే అనే అర్థం వచ్చేలా ప్రవర్తించిన, ప్రవర్తిస్తూన్న వాళ్ళు మాత్రం లెక్క పెట్టలేనంత నుంచి ఉన్నారు.నిజమైన ప్రేమ ఎక్కడో రూపొందినా ప్రపంచం దాన్ని హతమార్చి బూడిదగా మార్చేస్తుంది. చివరికి 'ప్రేమ'అంటే 'మోసం'గానే ప్రపంచం రూఢిచేసుకుంది.అయితే, ప్రపంచం అంతటా అన్ని కాలాల్లోనూ ఎప్పుడూ అలాంటి అవినీతి ఉంటుందా అని, నిజమైన ప్రేమ ఉండడానికి అస్కారమే లేదా అని ప్రశ్న రావచ్చు. అస్కారం లేక పోలేదు. ఉంది కాని కోటికి ఒకడు కూడా ఇందుకు విదర్శనంగా నిలబడక పోవడంవల్ల ఆ ప్రశ్నలే ప్రపంచం మరిచి పోయింది. మరిచిపోడంలోంచి ఆ ప్రశ్న లేనే లేదనేంతవరకూ వచ్చింది. నిజమైన ప్రేమ ఒకసారి ప్రజ్వరిల్లినపుడు అన్నిటితో పాటు దాన్ని హత్య చేయడం సబబు కావనేది నిజమే అయినా ప్రపంచం ఆ విషయం వినిపించుకోడం లేదు. వినిపించుకోదు. ప్రేమను శ్వాసించడం గక్కో చర్య చిరునవ్వు ఎందు కవుతుంది? ఒక ప్రపంచానికి తెలియదు. స్త్రీని గౌరవించడం దానికి చేతగాదు. ఇలాంటి విషమ పరిస్థితుల్లో వర్మ, పార్వతి ఎలా కృతజ్ఞులౌతారా అని శ్యాం పడేదే సంశయించడంలో ఆశ్చర్య లేదు.

వర్మని శ్యాం ఎంత బాగా ఎరుగునో పార్వతిని అంతకంటే ఎక్కువగానే ఎరుగును. ఆమెను ప్రేమిస్తున్న వర్మ ఎంత సిచ్చివాడో అని అందరూ అనుకుంటున్నారన్న సంగతి అతనికి తెలుసు. పార్వతి అంత అందగత్తెగాదు. అయితే, అనాకారి కూడా కాదు. లేమిననుభవిస్తున్న వర్మ స్థితి గమనించేటి పార్వతిని ఒక మెట్టు క్రిందనే ఉన్నాయి. వర్మ ఒక విధంగా అదృష్టవంతుడు. అతనికి తల్లి తప్ప తండ్రి లేదు. పార్వతికి ఆ అదృష్టమూ లేదు. ఆమె ఇంటి నిండాను, ఇంటి చుట్టూను కావలసినంత బలగం ఉంది. అందుచేతనే "పార్వతిని దేన్ని చూసి ప్రేమిస్తున్నావ్?" అని రెండేళ్ళ క్రితం శ్యాం ప్రశ్నించాడు. అందుకు వర్మ సమాధానం చెప్పాడు: "శ్యాం ప్రేమించడం దేన్నో చూసి ప్రేమించరు. ప్రేమ అంకురించడానికి కారణం అంటూ ఒకటి ఉండాలని ఎక్కడా లేదు. అసలు ప్రేమకు కారణం ఒకటి ఉంటే అది ప్రేమ కానే కాదు. ప్రేమ ఒక కారణంవల్ల జనించదు. అది ఆకస్మికంగానే పుడుతుంది. అది శరీరంలోంచి పుట్టదు. హృదయంలోంచి పుడుతుంది. అది శరీరాలు కలియడంతోనే పరిసమాప్తి పొందదు. ఆత్మలు ఏకమైనప్పుడే పరిపూర్ణత చెందుతాంది. [illegible] కాదు" ఆ మాటలు శ్యాంకి జ్ఞాపకం ఉన్నాయి. వర్మ అంతటి మహోన్నత భావా లున్న వ్యక్తి అయినా,ఈ ప్రపంచంలో పుట్టి ఈ మనుష్యుల మధ్య తిరుగుతూన్నప్పుడు ఈ రోజుల్లో ఆతల్లో లోకం ఎంతవరకు అర్థం చేసుకుని న్యాయం చేకూరుస్తుందో మాత్రం శ్యాంకి అర్థంకాదు.

ఎదురుగానే మౌననముద్రలో తీసమై పోయి కూర్చున్న వర్మ మళ్ళీ కళ్ళ కట్టడంలో— "వర్మా— మరి పెంచ్—మళ్ళీ కలుస్తా" అంటూ వెళ్ళిపోయాడు శ్యాం.

ఎనిమిదయింది—

తొమ్మిదయింది—

పదయింది—

వర్మ భోజనం చెయ్యలేదు. భోజనానికి రమ్మని రెండుసార్లు పిలిచి, ఇక పిలవక పడుకుంది తల్లి. వర్మ భోజనం చెయ్యక పోవడానికి ప్రబల కారణం ఉంది. శ్యాం ఆ గది విడిచి వెళ్ళి రెండు గంటలు దాటింది.అతడూ అలా వెళ్ళగానే వర్మకి మనస్సులో ఏమిటో అనిర్వచనీయమైన ఆందోళన ఒకటి బయలుదేరింది. ఏదో గుండెల్ని రాచి పెడుతూన్నట్టయింది. ఆ అలజడి ఆదిలో అలలుగానే లేచి రానురాను ఝంఝామారుత మయింది. దానికి తట్టుకోలేక గట్టిగా తల ఆదిమి పట్టుకున్నాడు వర్మ. నిష్కల్మషమైన మనస్సుకి రాదోయే అవమానకం గోచరిస్తుంది. నిండు ప్రేమ హృదయానికి ప్రియురాలి ఆనద అప్రయత్నంగా పరోక్షంలో కూడా ద్యోతకమవుతుంది. పార్వతిని నలుగురూ అపహాస్యం చేస్తున్నట్టు వర్మలో ఒక మెరుపు మెరిసింది.

'పార్వతీ' అని ఒక్కసారి గట్టిగా అరిచాడు. ఆ అరుపుకి దీపకాంతి ఒక్కసారి ప్రజ్వరిల్లింది. గవాక్షంలోంచి వస్తున్న చిరుగాలి తెరలు మంద గిల్లాయి. అనతి దూరంలో ఆవుల్రలు ఆ ప్రకృతి మాత నిద్రలోనించే ఆ కళాకారుణ్ణి దీవించింది.

వర్మకి గుండె దడ తగ్గలేదు.

'పార్వతీ అని మళ్ళీ ఒక్కసారి అరిచాడు.

పాకెత్తూ పార్వతి అతని ముందు నాలింది. వర్మ ఆశ్చర్యపోయాడు. కాదు — దిగ్భ్రాంతి చెందాడు. పిచ్చివాడిలా ఆమె వైపు చూశాడు. అవయవాల్లో యౌవన ప్రాదుర్భవం తొణికిసలాడుతూ, శ్యామలవర్ణ శరీర శోభతో నవనవలాడుతూ, కేవలం సాదా గుడ్డలతో, నుచ్చుకి మెడలో ఒక్క బంగారు నగ కూడా లేకుండా దేవుడిచ్చిన సహజ సౌందర్యంతో, వయసుకు తగ్గ లావు, లావుకు తగ్గ పొడవు కలిగి, మృదులంగా, మృదువుగా తీర్చి దిద్దిన ఆ కాటుక కండ్లు గల మూర్తిలో ఎప్పుడూ కన్పించే కాంతులు ఇప్పుడు వర్మకి కనబడ్డంలేదు. పెదాలు డడివడితే చాలు ప్రణయ వాగ్రాజ్యపు జల్లారు బావుటాను ఎగరవేసే నవ్వు ఇప్పుడు కానరావడంలేదు.

ఔను ఆమె మాట్లాడ్డం లేదు. తలెత్తి ఆమె కళ్ళలోకి చూశాడు వర్మ. ఆమె కళ్ళు దిగజార్చిన కన్నీటి బొట్లు కళ్ళ కొలుకుల్లోంచి దిగి, బుగ్గల మీదికి జారి, పక్ష స్మరాన్ని తడిపివై. ఆ నిమీలిత నేత్రాల్లోంచి అవిరళంగా ప్రవహిస్తున్న అశ్రువులు చూసి అతనిలో నైరాశ్యం దుంధూమారుతంగా విజృంభించింది. పార్వతి కంటి నీరు వర్మ తన కళ్ళతో చూడ్డం అదే ప్రథమం.

ఆశ్చర్యం:— అంతలోనే పార్వతి పెదవులు ఒక చిరునవ్వుని ప్రదర్శించాయ్. కాదు— అది నవ్వు కాదు— పార్వతి నవ్వు వర్మకి తెలియుంది కాదు. గాఢ నిమీలిత వ్యాకులత్వపు బాధను వెళ్ళగక్కే చర్య చిరునవ్వు ఎందు కవుతుంది? ఒక పెద్ద చదువుచదవనంతమాత్రంలో అతడు విద్యావిహీనుడనిభావించడంకంటె బుద్ధితక్కువ మరొకటి లేదు. ప్రపంచానికి పాఠం చెప్పగల అద్భుత మేధా సంపన్నుడు,సంస్కారి రవివర్మ. అతడు వ్రాసిన గ్రంథాల్లో ఒక్కవాక్యం మీవంటివారికి అర్థంకాదు. కేవలం పశుప్రాయంగా స్వార్థంతో నడుచుకుపోయే యీ ప్రపంచంలో రవివర్మ పుట్టడం మహోపచారం. పార్వతికీ అతనికీ గల పరిచయం ఈనాటిదిగాదు. చల్లిఅన్నం, వేడిబున్న, లక్కపీడతలు, గజ్జనగూళ్ళతోనే వారికి తిరికలేకపోయిన రోజులున్నాయి. రామరామపరిచయం ప్రభవించి పవిత్రప్రేమగా పరిణమించింది. రవివర్మ ఆదర్శవంతుడు. ఉన్నస్థితిలోంచి ఉన్నతస్థితిలోకి తీసుకుపోయేది ఆదర్శం. ఆదర్శాన్ని అక్షరాల సఫలీకృతం చేసుకోగల సమర్థుడు రవివర్మ. తెల్లవారితే మేము ఇక్కడికి తరలిరాబోతున్నా మనగా, నాకు కేవలం అవరిచితుడైన రవివర్మ ఆ సాయంకాలం మా ఊరువచ్చి, నన్ను కలుసుకుని కాలువవడ్డుకు తీసుకొనివెళ్ళి తన వృత్తాంతం చెప్పి, పార్వతి పవిత్రహృదయమీతాన్ని నా ముందు నిల్చాడు. ఆ నాడు అతడు నాకు 'ప్రేమ'నుగురించి చెప్పిన విషయాలు నేను సజీవుడై వున్నంతకాలం వరకు మరిచిపోలేను. అతని స్థితికి నామనస్సు జాలిపడి బాధపడింది. ఇంతటి మహత్తర ప్రేమశక్తి ఈ రోజుల్లోఅరుదు. అంతగా పార్వతిఅతడూ పాత్రుకు పోయివుంటే, అంత సులువుగా ఈషణ్మాత్రమైనా వివక్షణజ్ఞానం లేకుండా "మనం తల్లిదండ్రులుంగదా ఇదేంచెయ్యగలదు?" అనే అపాంకారంతో మీరు వారి ప్రేమను శ్మశానికి వంపించి పార్వతిని నాకు భార్యనిచేయాలని నిశ్చయించారు. మీకు ఉరిశిక్ష వేసినా తప్పలేదు. పార్వతి నాకంటె విన్నదైనా ఆమెహృదయాన్ని నేను పూజించినా నాకు తృప్తి తీరదు. అలాంటి పార్వతిని భార్యగాపొందడం నావంటి సామాన్యునికి కూడానివని. నావంటి అల్పుడు ఆమెకు భర్తగా వుండడం తప్ప, రవివర్మే ఆమెకు తగినవాడు. మీరు చేసినతప్పుకి లెంపలువేసుకుని, నిండు పశ్చాత్తాప హృదయంతో రవివర్మకాళ్ళుపట్టుకుని, ఆకాళ్ళనే కడిగి కన్యాదానం చేస్తే మీజన్మ తరిస్తుంది. ప్రపంచం హర్షించకపోయినా దేవతలు పూలవర్షం కురిపిస్తారు. జ్ఞానులు జేజేలు కొడతారు.

"ఇంకొకవిషయం. ప్రేమించడం దోషంకాదు, నేరంకాదు. అదేనేరమైతే ఇతర నేరాలను దూషించడానికి భాష లేదు. ప్రేమించడం ఒకవ్యక్తి స్వంత సొక్కు. దాన్ని ఆదర్శప్రాయంగా నిలబెట్టుకోలేని వాళ్ళున్నారంటే అది వారి తప్పు. అంతమాత్రంలో ప్రపంచంలో ఎక్కడా నిజమైన ప్రేమ లేదని దబాయించడం పొరపాటు. అంతమందీ ప్రేమను అపహాస్యం చేస్తున్నంత మాత్రంలో ప్రేమ ఎప్పుడూ మోసం కానేరదు. అందరూ తప్పు అని వేలెత్తి చూపించినంత మాత్రంలో ఒప్పు ఎప్పుడూ తప్పుకాదు.

"ఆఖరివిషయం. మీరు పార్వతిని రవివర్మకు ఇచ్చి వివాహం చెయ్యకపోతే— పార్వతిని నేనే వివాహమాడి వెనువెంటనే నేనే ఆమెను రవి వర్మకు మీసమక్షంలోనే ఇచ్చేస్తాను. వివాహమైన తర్వాత పార్వతి నా సొమ్ముగాని మీది గాదు. ఆమెపై హక్కు మీకు లేనిదు ఉంది.

"ఈ వివాహానికి మీ రెవ్వరూ రవివర్మని ఆహ్వానించి ఉండరు. నాకుతెలుసు. అంచేత నేనే ఆతణ్ణి స్వయంగా ఆహ్వానించాను. త్వరపడండి" అని ముగించాడు పెళ్ళికొడుకు.

అప్పుడే రవివర్మ పెళ్ళివందిలోకి వచ్చేస్తున్నాడు.

పార్వతి తలిదండ్రులు కంటనీరుతో రెండలు చేసుకొని— రవివర్మ రెండుచేతులూ పట్టుకుని క్షమాభిక్షనర్థించారు.

"రవివర్మా— ఇలావచ్చి నాస్థానంలో నువ్వు కూర్చో!" అన్నాడు పెళ్ళికొడుకు.

అందుకు రవివర్మ అన్నాడు—

"అవసరంలేదు. ప్రేమకు గమ్యం పెళ్ళి కాదు. ప్రేమకీ పెళ్ళికీ అసలు సంబంధం ఉండనక్కరలేదు. పెళ్ళిలోఉండేభావంతో ప్రేమలోని భావం చేతులుకలవదు. ప్రేమికులు దంపతులు కాకుండా నిలిచిపోయినా ఫరవాలేదు. పెళ్ళికి ప్రేమ అవసరంగాని ప్రేమకు పెళ్ళి అవసరం లేదు. 'పార్వతి నాకు భార్య' అని ఎవరూ అనుకోనక్కరలేదు. ఇంతకీ పార్వతి నాకు భార్యకాదు నా "అర్థాంగి".

పుస్తకాల ఎగుమతి దిగుమతులు

1954 వ సంవత్సరపు వివరాలు

న్యూఢిల్లీ. అక్టోబర్ 8—డాలర్ ప్రాంతాలకు ఇండియా పంపుతున్న గ్రంథాలు, పత్రికల అవ్వటిమంది తెప్పించబడుతున్న వాటికంటె తక్కువ అని తెలుస్తున్నది. స్టెర్లింగ్ ప్రాంతాల పరిస్థితి ఇందుకు విన్నంగావున్నది. అవ్వటకు ఇండియా పంపుతున్న గ్రంథాల, పత్రికల సంఖ్య, ఇవ్వటకు వచ్చిన తెప్పించబడుతున్న వాటికంటె తరికం.

1954 లో ఇండియా డాలర్ ప్రాంతం నుంచి 40,58,000 రూపాయల విలువ చేసే గ్రంథాలు పత్రికలు తెప్పించింది. 1,39,000 రూపాయలు విలువ చేసేవి అక్కడకు పంపినవి.

అదే సంవత్సరంలో స్టెర్లింగ్ ప్రాంతం నుంచి 39,48,000 రూపాయల విలువచేసే గ్రంథాలు, పత్రికలు దిగుమతి చేసింది. 62,38,000 రూపాయల విలువచేసేవి ఎగుమతి చేసింది.

1954 లో విదేశాల నుంచి ఇండియా 81,71,000 రూపాయల విలువచేసే గ్రంథాలను పత్రికలను తెప్పించింది; 63,84,000 రూపాయల ఖరీదుచేసే గ్రంథాలను పత్రికలను విదేశాలకు పంపింది.

న్యూఢిల్లీ. అక్టోబర్ 8—స్థానిక ఉర్దూ దినపత్రిక "తేజ్" సంపాదకుడు నిరాహార దీక్షను ప్రారంభించడం ద్వారా ఏర్పడిన పరిస్థితి పరిశీలించడానికి నేడు ఢిల్లీ అసెంబ్లీలో ఒక అత్యర్థ మెంట్ తీర్మానం ప్రతిపాదించబడగా దానిని స్పీకర్ డాక్టర్ మౌలానాయార్ తోసివేశారు.

ఈసమస్యలో ఆ సమస్యను దర్శించడానికి వీలులేదని స్పీకర్ రూలింగ్ ఇచ్చారు.

జుట్టు వాత్తుగా, అందంగా పెరగడానికి
యౌవనోత్సాహంతో, ఉల్లాసంగా వుండండి. రోజూ కాల్గేట్ పెర్ఫ్యూమ్డ్ కాస్టర్ హెయిర్ ఆయిల్ తలకుబాగా రాసుకోండి. అందం ప్రశంసలను పొందేటట్టుగా మీ కేశ సౌందర్యానికి వన్నె తెస్తుంది.
కాల్గేట్
పెర్ఫ్యూమ్డ్ కాస్టర్ హెయిర్ ఆయిల్

పారంగ్ పూర్ కాటన్ మేన్యుఫేక్చరింగ్ కం., లి.
అహమదాబాద్.
FSM — 6/10

పారంగ్ పూర్
SANFORIZED REGD SHRUNK
ఎప్పుడూ మెరిసే పట్టుముగింపుగల
పాప్లిన్లు, షర్టింగ్లు మరియు కోటింగ్లు
పక్కారంగుల
ఫేన్సీ అర్థకాలు

మీరు ఈ మందుతో దగ్గును నిలపగలరు
కక్కువాయి దగ్గును
వెంటనే
నివేయును.
పిరమ్ పెర్ఫెక్టోరల్
ఒక నీసా ఇంటిలో భుంచుకోండి
సవరత్న ఫార్మ్యూటికల్ లేబరేటరీస్
పోస్టుబాక్సు నం. 18, కొచ్చిన్-3.



—అప్పుడు అవి చాలనట్లుగా ఎన్నటికీ క్రుంగవు

కుట్టి తయారుగానున్న చొక్కాలు, పేంటులు లేక యితర దుస్తులు కొనునపుడు 'సాన్ఫొరైజ్డ్' (Sanforized) ప్రేరు మార్కును తప్పకుండా చూడండి. అప్పుడు మీ దుస్తులు చాలనట్లుగా క్రుంగవని మీరు విశ్వసింపవచ్చును.

కుట్టిన బట్టలు అమ్మే వ్యాపారస్థులు ఎంతోమంది మిల్లులలో కొత్తరీత్యా ముందుగా క్రుంగించబడిన 'సాన్ఫొరైజ్డ్' బట్టనే వాడుతున్నారు. 'సాన్ఫొరైజ్డ్' ముద్రగల బట్ట చాలకాలము హాగనుగా ఉండునని మీకు హామీ!

SANFORIZED REGD TM SHRUNK FABRIC

సాన్ఫొరైజ్డ్ — కె — మెహమూద్!
మనోరంజకమైన ఈ హిందీ ప్రసారమును రేడియో సిలోన్‌లో ప్రతి మంగళవారము రాత్రి 7.30 నుండి 41 మీటర్లపై వినండి.
సాన్ఫొరైజ్డ్ సర్వీస్,
'హారిజోన్', నేతాజీ సుభాష్ రోడ్, మెరీన్ డ్రైవ్, బొంబాయి 2